
## ఆర్టీసీ కాలనీ హనుమాన్ దేవాలయానికి వాటర్ ట్యాంక్ బహుకరించిన మాజీ జెడ్పిటిసి మంచిరేవుల సాయికృష్ణ



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ స్టార్స్ సేవలు ఎంతో అభినందనీయమని,భవిష్యత్తులో వారి సేవలు మరింత విస్తృతం చేయాలని షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ స్టార్స్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ కాలనీ లోగల శ్రీ హనుమాన్ దేవాలయానికి ప్రజల సౌకర్యార్థం దాత బాలానగర్ మండల మాజీ జెడ్పిటిసి లయన్ మంచిరేవుల సాయికృష్ణ వాటర్ ట్యాంక్ ను బహుకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్,కౌన్సిలర్లు బివిఎస్ సుధీర్,పెంటయ్య, మురళీమోహన్ (అప్పి) తదితరులు హాజరై దేవాలయానికి వాటర్ ట్యాంకును వితరణ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో పాలుపంచుకోవాలని,దాన గుణం కలిగి ఉండాలని అన్నారు. దేవాలయానికి వచ్చే భక్తుల అవస్థలు తెలుసుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని అందుకు సహకరించిన దాత మాజీ జెడ్పిటిసి లయన్ మంచిరేవుల సాయికృష్ణ ని ఆయన అభినందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలతో మరింత ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్స్ అధ్యక్షుడు రామచందర్, కార్యదర్శి మంచిరేవుల అశోక్,మల్చలం మురళి,ప్రదీప్,ఎం రమేష్,జి.నారాయణ,జి రమేష్, విష్ణుమూర్తి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సెకండియర్ 992 మార్కులతో రేజొనన్స్ కాలేజ్ టాపర్‌గా ప్యాట మాధుర్య విజయం

**షాద్ నగర్, (ప్రజావినికిడి):**



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో షాద్‌నగర్ పట్టణానికి చెందిన విద్యార్థిని ప్యాట మాధుర్య అద్భుత ప్రతిభ కనబరిచింది. ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి రీజొనన్స్ కాలేజ్ టాపర్‌గా నిలిచి తన ప్రతిభను చాటుకుంది.బీసీ సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట శ్రీకాంత్ జయ దంపతుల కుమార్తె అయిన మాధుర్య చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి కనబరుస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగింది.కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని ఈ ఫలితంతో నిరూపించింది.ప్యాట మాధుర్య సాధించిన ఈ ఘనతపై ఆమె తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ...ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం,కృషి ఫలితమే ఈ విజయమని తెలిపారు. విద్యార్థిని సాధించిన విజయంపై కాలేజ్ ఉపాధ్యాయులు,గ్రామస్థులు అభినందనలు తెలిపారు.ఇలాంటి ప్రతిభావంతుల విజయాలు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని మాధుర్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 12 వార్డు లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**మున్సిపాలిటీ 12 వార్డులో మిద్దెగూడెం శ్యామలమ్మ,నాజ్ బేగం,కౌసర్ బేగం ల నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, కౌన్సిలర్లు దిలీప్,పెంటయ్య, మురళీమోహన్ (అప్పి), కొప్పునూరి ప్రవీణ్,ఎస్ డీ ఇబ్రహీం,ముబారక్ అలీ ఖాన్, పాషా,గంగమోని సత్తయ్య, మల్లేష్,మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ చికెన్ సెంటర్లలో కన్స్యూమర్ మీడియేటర్ డి. గోపాల్ నారాయణ తనిఖీలు



**షాద్ నగర్, (ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో పట్టణంలోని భాగ్యలక్ష్మి చికెన్ సెంటర్ ను కన్స్యూమర్ కమిషన్ మీడియేటరు గోపాల్ నారాయణ ఆదివారం తనిఖీ చేశారు.వర్కర్లు క్యాప్స్ ధరించాలని,గుట్కా తినొద్దని యజమానికి సూచించారు. ఎండల దృష్ట్యా చనిపోయిన కోళ్లను వెంటనే తొలగించాలని, లేదంటే కన్స్యూమర్ యాక్ట్ ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. వేసవిలో మున్సిపల్ అధికారులు ప్రతీ ఆదివారం తనిఖీలు చేయాలని కోరారు.సమస్యలుంటే 1915కు ఫిర్యాదు చేయాలన్నారు.

# రియలైజ్ డీ-అడిక్షన్ సెంటర్ ప్రారంభం

### హాజరైన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



**హయత్ నగర్, (ప్రజావినికిడి):**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ 52వ డివిజన్ పెద్ద అంబర్‌పేట్ లోని కోహెడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'రియలైజ్ డీ-అడిక్షన్ సెంటర్ అండ్ హాస్పిటల్' ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ ఆసుపత్రిని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, "నేటి ఆధునిక సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును, కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వ్యసనాలకు బానిసలైన వారిని తిరిగి సాధారణ మనుషులుగా మార్చేందుకు మన ప్రాంతంలో 'రియలైజ్ డీ-అడిక్షన్ సెంటర్'ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఆసుపత్రి యాజమాన్యం కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో బాధితులకు మెరుగైన వైద్యం అందించి, వారి కుటుంబాల్లో తిరిగి వెలుగులు నింపాలని" ఆయన ఆకాంక్షించారు. ఆసుపత్రి కన్సల్టెంట్ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ మహేంద్ర శేఖర్ మాట్లాడుతూ,ఇట్స్ నెవర్ టూ లేట్' (మార్పునకు ఎప్పటికీ మించిపోలేదు) అనే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మద్యపానం,డ్రగ్స్, స్మార్ట్‌ఫోన్ వంటి రకరకాల వ్యసనాలకు బానిసలైన వారికి ఇక్కడ మానసిక వైద్య నిపుణుల పర్యవేక్షణలో, ప్రత్యేక కౌన్సిలింగ్ అత్యాధునిక విధానాలతో చికిత్స అందిస్తామని తెలిపారు. వ్యసనాల బారిన పడిన వారు పూర్తిగా కోలుకుని, తిరిగి సమాజంలో ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవితాన్ని గడిపేలా మా వంతు పూర్తి వైద్య సహకారం అందిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద అంబర్‌పేట్ మాజీ సర్పంచ్ పంది పెంటయ్య,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిద్ధంకి కృష్ణారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు పాలడుగు నాగార్జున,నితిన్, డాక్టర్ ఇంద్ర శేఖర్ తదితరులతో పాటు పలువురు స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇటిక బట్టిలో మహిళ హత్య కలకలం..



**శంషాబాద్, (శంషాబాద్):** శంషాబాద్ మండల పరిధిలోని రామంజపూర్ తాండ లోని సిఎస్ఎన్ ఇటుక బట్టీలో ఒ మహిళ హత్య గురైన ఘటన కలకలం రేపింది.. పోలీసుల వివరాల ప్రకారం, శంషాబాద్ మండల పరిధిలోని రామంజపూర్ తాండ సిఎస్ఎన్ ఇటుక బట్టీలో ఒడిశా రాష్ట్రానికి చెందిన సంతసీ భాత్ర, భాదర్ భాత్ర గత మూడు నెలలుగా అక్కడే గుడిసెలలో నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుంటున్నారు. సంతసీ భాత్ర, భాదర్ భాత్ర బంధువులే కావడం గమనార్హం. శనివారం (11.04.2026) సాయంత్రం 6 గంటల సమయంలో, వీరిద్దరూ మద్యం సేవించి గొడవకు దిగారు.ఈ సమయంలో భాదర్ భాత్ర, సంతసీ భాత్రను కట్టెతో ముఖం, శరీర భాగాలపై తీవ్రంగా కొట్టినట్లు అక్కడి ఇతర కూలీలు తెలిపారు. గొడవను గమనించిన తోటి కూలీలు వారిని అడ్డుకొని శాంతింపజేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. తరువాత భాదర్ భాత్ర తన గుడిసె బయట పడుకోగా, సంతసీ భాత్ర గుడిసె లోపలే నిద్రపోయింది. ఆదివారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో ఇతర కూలీలు సంతసీ భాత్రను పనికి పిలవడానికి వెళ్లగా,ఆమె స్పందించలేదు. అనుమానం వచ్చి పరిశీలించగా, ఆమె మృతిచెందినట్లు గుర్తించారు. ఆమె ముఖంపై గాయాలు ఉండడం,ముక్కు, నోటి నుండి రక్తం కారిన మరకలు కనిపించడం వల్ల ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ విషయంపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో,గత రాత్రి జరిగిన దాడి కారణంగా సంతసీ భాత్ర మృతి చెందినట్టు భావిస్తున్నారు. నిందితుడిగా భావిస్తున్న భాదర్ భాత్రను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు తెలిపారు.

# శివరాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం

### డెకరేషన్ గోడౌన్ దహనం






**రాజేంద్రనగర్,(ప్రజావినికిడి):**
అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లి ప్రాంతంలో ఆదివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.ఓ డెకరేషన్ సామాగ్రి నిల్వ ఉంచే గోడౌన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలో జనవాసాల మధ్య అక్రమంగా ఏర్పాటు చేసిన గోదాంలో మంటలు చెలరేగి,పక్కనే ఉన్న నివాస గృహానికి మంటలు వ్యాపించాయి.ఈ ఘటనలో పై అంతస్తు పూర్తిగా దగ్ధమైంది.ఈ వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో శుభకార్యాలలో ఉపయోగించే డెకరేషన్ సామగ్రి నిల్వ ఉంచిన గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాంలో ప్లాస్టిక్ డెకరేషన్ వస్తువులు, ఫ్లెక్సీలు,థర్మకోల్ సామాగ్రి భారీగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని నాలుగు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. సుమారు మూడు గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. మంటలు రెండు గంటల పాటు ఆకాశాన్ని తాకేలా ఎగిసిపడడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. మంటలు గోదాం పక్కనే ఉన్న ఇంటికి వ్యాపించాయి.ఈ ప్రమాదంలో అ ఇంటి పై అంతస్తు పూర్తిగా దగ్ధమైంది. మంటలు చెలరేగడంతో సమీప ప్రాంత ప్రజలు ఇళ్లను ఖాళీ చేసి బయటకు పరుగులు తీశారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా, లక్షల్లో ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. డెకరేషన్ సామగ్రిపై కెమికల్ పూత ఉండటంతో దట్టమైన పొగ వ్యాపించి మంటలు మరింత తీవ్రంగా మారాయి.ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు భద్రతా కారణాల దృష్ట్యా శివరాంపల్లి ప్రాంతంలో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేశారు. ఘటన స్థలాన్ని రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా, జనవాసాల మధ్య ఎలాంటి అనుమతులు లేకుండా గోదాం ఏర్పాటు చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శివరాంపల్లి దళిత బస్తీలో ఇళ్లకు అనుకుని ఉన్న స్థలాన్ని గోదాం కోసం అద్దెకిచ్చి లక్షల్లో అద్దె వసూలు చేస్తున్న భూ యజమాని పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు.

ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవగా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞత తెలిపిన వచ్య తండావాసులు



**కొందుర్గు,(ప్రజావినికిడి):**
నేడు జిల్లెడ్ చౌదరి గూడ మండలం లో వచ్య తండ గ్రామపంచాయతీ గల హేమ్లా నాయక్ తాండ లో మంచి నీటి సమస్య ఉన్నదని గౌరవ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి దృష్టి కి తీసికెళ్లిన గ్రామ సర్పంచ్ రవి నాయక్,ఉప సర్పంచ్ కిషన్ నాయక్ లు గ్రామ ప్రజలు యిబ్బంది రావొద్దని వెంబడే సొంత నిధులతొ గ్రామం లో బోర్ పనులు మొదలు పెట్టడం జరిగింది గ్రామ ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ.. మా గ్రామం నీటి సమస్య కు బోర్ వేయడం పట్ల నవీన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ రవి నాయక్,ముష్టిపల్లి సర్పంచ్ కన్న జంగయ్య,ఎల్క్ చర్ల సర్పంచ్ సోని శేఖర్,జ్యోతి శ్రీనివాస్,విశ్వనాథ్ పూర్ సర్పంచ్ సుండు శ్రీలత రాములు,ఉప సర్పంచ్ లు కిషన్ నాయక్, గుడిసె బాలరాజ్,కొందుర్గు మండల జడ్పీటీసీ తనయుడు ఏదిరా రామకృష్ణ, నాయకులు బి. రవీందర్ రెడ్డి మాజీ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు,మాజీ సర్పంచ్ హరినాయక్,మాజీ ఎంపీటీసీ రమేష్, ఏదిరా నర్సింలు, మాన్యా నాయక్, కుమార్,రమేష్,వినోద్ నాయక్, లతీఫ్,రాంచేందర్, లక్ష్మణ్,లక్ష్మమ్మ, చెందర్ నాయక్, గోపాల్ నాయక్, రెడ్యానాయక్, గోపాల్ నాయక్, మోతిల్ నాయక్, విట్టల్ నాయక్, పొమ్య నాయక్, మన్సింగ్ నాయక్, బాబూనాయక్, శ్రీను నాయక్, పాండు నాయక్, రాజు నాయక్, లాలు నాయక్, కృష్ణ నాయక్, కిసాన్,మహేష్ కుమార్,రమేష్ నాయక్,ఎండీ. అజిమ్ తదితరులు పాల్గొన్నారు.

